"శ్రీమద్భగవద్గీత" – కొర్నక్రమం ముదింపులో ... అన్నమాచార్య సంకీర్తన – 26.09.2020

01. పల్లవి : గోవింద గోవిందయని కొలువరె ।
గోవిందాయని కొలువరె ॥ ॥ గోవింద ॥

02. చరణం : హరి యచ్యుతాయని యాడరె ।
పురుషోత్తమాయని పొగడరె ।
పరమ పురుషాయని పలుకరె ।
సిరివర యనుచును చెలగరె జనులు ॥ ॥ గోవింద ॥

03. చరణం : పాండవ వరదయని పాడరె ।
అండజవాహను కొనియాడరె ।
కొండలరాయనినె కోరరె ।
దండితో మాధవునినె తలచరె జనులు ॥ ॥ గోవింద ॥

04. చరణం : దేవుడు శ్రీ విభుడని తెలియరె ।
సోవల ననంతుని చూడరె ।
శ్రీ వేంకటనాధుని చేరరె ।
పావనమై యెప్పుడును బ్రదుకరె జనులు ॥ ॥ గోవింద ॥